విశాలాంధ్ర విశాఖపట్నం
గురువారం 1, ఆగస్టు, 2024

సీఎం దృష్టికి
రైల్వే జోన్ అంశం

రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ జేవీ సత్యనారాయణ మూర్తి

విశాలాంధ్ర - విశాఖ: విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన భూమి కేంద్రానికి అప్పజెప్పడం జరిగిందని, జోన్ కార్యకలాపాలను త్వరగా ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపి నట్టు విశాఖ రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి తెలిపారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఎ.వనజ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శులు జేవీ సత్యనారాయణమూర్తి, ముప్పాళ్ళ నాగేశ్వరావు, కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, జి.ఓబులేసులు బుధవారం అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చెయ్యడంతో పాటు నిర్వాసితులకు తగిన నష్టం పరిహారం చెల్లించడానికి కృషి చెయ్యాలని, పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాకారాన్ని ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలని, లేదా సెయిల్‌లో విలీనం చెయ్యడానికి కేంద్రం ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరడంతోపాటు రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న వలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెసుకువెళ్ళామని ఆయన సానుకూలంగా స్పందించారని సత్యనారాయణమూర్తి తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్:ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి సంబంధిత అధికారులంతా ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఇతర అధికారులతో కలిసి కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం ఉదయం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టుపై డిస్ట్రిక్ట్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు గత సమావేశంలో చర్చించి తీసుకున్న చర్యల గురించి వివరించారు. ఇప్పటి వరకు అండర్ ఇన్వెస్టిగేషన్‌లో 138 కేసులు, కోర్టు ట్రైల్ రన్‌లో 699 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పలు అంశాలపై స్పందించిన కలెక్టర్ ఆయా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఎస్సీ, ఎస్టీలపై జరగబోయే దాడులను, ఇతర చర్యలను ముందుగానే పసి గట్టి నివారించాలని పేర్కొన్నారు. పోలీసు శాఖ పరిధిలో, కోర్టుల పరిధిలో ఉన్న కేసులను పరిష్కరించే దిశగా సంబంధిత విభాగాల అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, డీసీపీ క్రైం రత్నం, ఇన్ ఛార్జి డీఆర్వో శ్రీరామమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీవీఆర్ మూర్తి, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.

జేఎస్పీ బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం పాండ్రంగి గ్రామంలో అకాల మరణం చెందిన పల్లి సూరిబాబు కుటుంబానికి జేఎస్పీ నేతలు బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ పంచకర్ల నాగ సందీప్, బివి కృష్ణయ్య, మండల అధ్యక్షులు కూరిమిన రామ స్వామి నాయుడు, మండల ఉప చూడు పిన్నింటి సారధి, విశాఖ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ విబి నాయుడు, మండల ముఖ్య నాయకులు మజ్జి శ్రీను, తాడివాడ శివ కృష్ణ, రమణ, రమేష్, అప్పలరాజు, సత్తిబాబు, సంతోష్, చిన్న, శ్రీను కిరణ్, బాలు, లోకేష్, నాయుడు, సురేష్ పాల్గొన్నారు.

హాస్టళ్లను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర - విశాఖ: భీమిలి బీసీ బాలికల కాలేజ్ హాస్టల్, బిసి బాలుర హాస్టల్‌ని బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీదేవి సమక్షంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు చార్జీలు 2500 పెంచాలని, పెండింగ్‌లో ఉన్న కాస్మొటిక్, మెస్ చార్జీలను విడుదల చేయాలని ప్రతి హాస్టల్‌కి శాశ్వత వార్డెన్లను కేటాయించి కుక్, కమాటి, ట్యూటర్, వాచ్‌మెన్ పోస్టులు భర్తీకి చొరవ తీసుకోవాలని కోరారు. హాస్టళ్లకు సొంత భవనాలు కేటాయించి శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మతులు చేయాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ డైరెక్టర్ శ్రీదేవి సానుకూలంగా స్పందించి, సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారని చెప్పారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ నాయకులు మెనూ అమలును పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసారు.

నివాసం ఉన్న దగ్గరే పేదలకు పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - పెందుర్తి: పేదలు నివాసం ఉండటానికి 60 గజాలు స్థలం అడిగితే నేరంగా చూస్తారని, పెద్దవాళ్లు ఎకరాల కొద్దీ భూములు ఆక్రమించుకున్నా అధికారులకు పట్టదని సీపీఎం నాయకులు అన్నారు. సీపీఎం పెందుర్తి పార్టీ ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగన్, జోన్ కార్యదర్శి బి.రమణి, జోన్ నాయకులు అప్పలనాయుడు మాట్లాడారు. పెందుర్తి మండలంలోని సర్వేనెంబరు 163లో 120 మంది పేదలు 2018 నుండి పాకలేసుకుని నివాసం ఉంటున్నారని, వారికి అక్కడే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చినముషిడివాడలోని రాముడు చెరువును ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ఆక్రమించు కున్నారని, 95వ వార్డు కార్పొరేటర్ చినముషివాడ జంక్షన్‌లో సుమారు 2వేల గజాల స్థలం రోడ్డు పక్కనే ఆక్రమించి రెగ్యులేషన్ చేసుకున్నారని, చిన ముషిడివాడ నుండి గణేష్ నగర్ వెళ్లే దారిలో 3 ఎకరాల స్థలంలో లారీలు పెట్టి ఆక్రమించారని ఆరోపించారు. పెద్దవాళ్ళకి పట్టాలు ఇచ్చి, పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడం సరైనది కాదని వారు విమర్శించారు.

పారిశ్రామిక ప్రాంత విలేకరుల సంఘం కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంత విలేకరుల సంఘం కార్యవర్గం ఏర్పాటైంది. ఈ కార్యక్రమం స్థానిక 58వ వార్డు కొత్త నక్కవానిపలెం సీఆర్ ఫంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పివి గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని

ప్రారంభించి మాట్లాడారు. ప్రజల పక్షాన ప్రజల సమస్యలను అటు అధికారులకు, ఇటు ప్రజా ప్రతినిధులకు తెలియ పరచడంలో విలేకరులు కీలక పాత్ర పోషించాలన్నారు. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు పాటుపడే విలేకరులకు ఎల్లప్పుడూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వీరంతా కలిసి ఒకతాటిపై ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్థానిక కోరమండల్ పరిశ్రమ అధికారులు పాల్గొని పారిశ్రామిక ప్రాంతం పరిధిలోని విలేకరులకు పరిశ్రమ తరవున ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు.

యువతే టీడీపీకి పట్టుకొమ్మలు

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - భీమిలి: టీడీపీ ఆవిర్భావం నుండి యువతే ప్రధాన భూమిక పోషిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డు టీడీపీ ఉపాధ్యక్షులు మారోజు సంజీవకుమార్ 36వ జన్మదినం సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసారు. విశాఖలో ఉన్న ఎమ్మెల్యే నివాసం వద్ద మారోజు సంజీవకుమార్‌తో కేక్ కట్ చేయించి దుశ్శాలువతో సత్కరించారు. ఎన్టీఆర్ టీడీపీని ఆవిర్భావం చేసినప్పటి నుండి యువత పార్టీకి వెన్నెముకగా నిలిచిందని గంటా శ్రీనివాసరావు అన్నారు. 1983లో టీడీపీ మొదటిసారి ఎన్నికల్లో పాల్గొనేటప్పుడు 90 శాతం మందికి కొత్తవారికి చట్టసభల్లోకి వెళ్లేందుకు అవకాశం ఇచ్చారని అన్నారు. నా 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో కూడా యువత ప్రత్యక్షపాత్ర పోషించారని అన్నారు. సంజీవకుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు కుటుంబసమేతంగా మరెన్నో జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, కోరాడ రాజబాబు, గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు. భీమిలి పార్టీ కార్యాలయంలో కూడా గంటా నూకరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు.

కాలుష్య సమస్యపై పోర్టు ఉన్నతాధికారులతో వంశీకృష్ణ సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: దక్షిణ నియోజకవర్గం ఏర్పడిన తరువాత నియోజకవర్గ సమస్యలపై మొట్ట మొదటిసారిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పోర్టు అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్న అనేక సమస్యల పరి ష్కారం కోసం ఎమ్మెల్యే పోర్టు అధికారులకు పలు సూచనలు చేశారు. ఇక ఇప్పటికే దక్షిణ నియోజకవర్గంలో పోర్టు కాలుష్యంపై ఇటీవలే దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అసెంబ్లీలో ప్రశ్నించారు. కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్పందించి తాను కూడా నియోజకవర్గంలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో ప్రకటనతో పోర్టు అధికారుల్లో సైతం చలనం వచ్చిందన్నారు. దీంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఓ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని పోర్టు బోర్డు రూంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ముఖ్యంగా వన్‌టౌన్ ప్రాం తంలోని వలు సమస్యలను శాసన సభ్యులు పోర్టు అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా ఎస్ఆర్ కాలువ చూట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొందని, వెంటనే ఆ పరిసరాలను క్లీన్ చేయించాలని ఆయన పోర్టు అధికారులను కోరారు. అంతే కాకుండా కాలువ చుట్టూ పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అపరిశుభ్ర వాతావరణంతో దోమలు వ్యాపిస్తున్నాయని పరిసర ప్రాంతాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా ఉంటున్నారని ఎమ్మెల్యే సమస్యను వెలుగులోకి తీసుకువచ్చారు. భారీ వాహనాల రాకపోకల వల్ల వన్‌టౌన్ ప్రాంతంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లేందుకు పెద్ద వయసు వారు ఇబ్బందులు పడుతున్నందున ఒక లిఫ్ట్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి వేణుగోపాల్, శ్రీరామ చంద్ర మూర్తి, పలువురు పివిపి ఆపరేటర్లు, జీవీఎంసీ ఎస్ఈ సత్యనారాయణ రాజు, ఈఈ, జోనల్ కమిషనర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

బయో టాయిలెట్ల వినియోగాన్ని పెంచాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: బయో టాయిలెట్ల వినియోగాన్ని అధికంగా పెంచాలని, వాటి ఆవశ్యకతను తెలుపుతూ అందరిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కార్మికులు స్వయంగా తిరిగి క్లీన్ చేసే పద్ధతి కాకుండా ఆధునిక పద్ధతులను అనుసరించాలని, యంత్రాలను వినియోగించి పనులు చేపట్టాలని సూచించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం సఫాయి కర్మచారీ వ్యవస్థపై సమీక్షించే నిమిత్తం వివిధ విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్మికుల అవసరాలు, సమస్యలు, జీవనోపాధి తదితర అంశాలపై చర్చించారు. సంప్రదాయ టాయిలెట్ల స్థానంలో బయో టాయిలెట్ల వినియోగాన్ని పెంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్, డీసీపీ క్రైం రత్నం, ఇన్‌ఛార్జి డీఆర్వో శ్రీరామమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామారావు, డీపీవో, డ్వామా పీడీ, ఇతర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనిషి ఆరోగ్యంపై మ్యూజిక్ థెరపీ ప్రభావం

గీతం సదస్సులో నిపుణుల వెల్లడి

విశాలాంధ్ర - మధురవాడ: మనిషి భావోద్వేగాలు, మెదడును చైతన్యపరచడం, ప్రవర్తనలో మార్పులను సంగీతం ప్రభావితం చేస్తుందని ముఖ్యంగా మ్యూజిక్ థెరపీకి మనిషి ఆరోగ్యాన్ని సరిచేసే శక్తి ఉందని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో నిపుణులు అభిప్రాయ పడ్డారు. గీతం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఇండియన్ మ్యూజిక్ థెరపీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ టి.వి.సాయిరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రమపద్ధతిలో వెలువడే ధ్వని సంగీతంగా మానవ మెదడుపై ప్రభావాన్ని చూపుతుందన్నారు. సంగీతం ద్వారా చికిత్స అనేది వ్యక్తులను, వారి అభిరుచులను బట్టి ఉంటుందన్నారు. మ్యాజిక్ థెరపీపై అధ్యయనాలు జరుగుతున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం సంగీత, నృత్య విభాగం ఛైర్మన్, ప్రముఖ నంగీత విద్వాంసురాలు డాక్టర్ కె.నరస్వతీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం అధిపతి డాక్టర్ గౌరి రామ్మోహన్, గీతం ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం అధిపతి డాక్టర్ అముక్త మాల్యద, సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మీ, ఇండియన్ మ్యూజిక్ థెరపీ అసోసియేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ సూర్యతేజ, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ బి.నళిని, డాక్టర్ సుష్మారాజ్, డాక్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వంలో దేవర కృషి అభినందనీయం

జనసేన భీమిలి నియోజవర్గ ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల

విశాలాంధ్ర - మధురవాడ: జనసేన క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేయడంలో జనసేన 5వ వార్డు అధ్యక్షులు దేవర శివ కృషి అభినందనీయమని జనసేన భీమిలి నియోజవర్గ ఇన్‌ఛార్జి సందీప్ పంచకర్ల అన్నారు. బుధవారం మారికవలసలో గల రాజీవ్ గృహకల్ప కాలనీలో ఏర్పాటు చేసిననే జనసేన సభ్యత్వ నమోదు ప్రక్రియ స్టాల్ వద్ద సందీప్ పాల్గొని సభ్యత్వ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భీమిలి నియోజక వర్గం మొత్తంగా అత్యధికంగా 1230 సభ్యత్వాలు నమోదు చేయించిన ఘనత దేవర శివదని కొనియాడారు. పార్టీ అధిష్టానం ఏ బాధ్యత అప్ప జెప్పినా వార్డు అధ్యక్షుడిగా వార్డులో ఉన్న నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరచుకుని తనదైన శైలిలో విజయవంతంగా పూర్తిచేస్తున్నారని అన్నారు. సభ్యత్వ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ దానివలన కార్యకర్తలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ వెయ్యికి పైగా నమోదు చేయడం భీమిలి నియోజకవర్గం మొత్తానికే దేవర శివ ఆదర్శమన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న రోజుల్లో పార్టీ ఏ బాధ్యత అప్పజెప్పినా ఇదే స్ఫూర్తితో కొనసాగించాలని ఆకాంక్షించారు. వార్డు అధ్యక్షులు దేవర శివ మాట్లాడుతూ ఇన్‌ఛార్జి సందీప్ నాయకత్వంలో మేమంతా ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నామని, ఆయన ఇచ్చిన భరోసాతో గతంలో కంటే ఇప్పుడు 1230 సభ్యత్వాలు చేసామని, రానున్న రోజుల్లో కూడా సందీప్ ప్రోత్సాహంతో మరిన్ని సభ్యత్వాలు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సభ్యత్వాల నమోదు ప్రక్రియకు కృషి చేసిన 5వ వార్డు జనసేన నాయకులకు, కార్యకర్తలకు, జన సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆదినారాయణ, సూరిబాబు, ఈశ్వరరావు, శివ, సంతోష్, సన్యాశిరావు, ఎర్రయ్య, రాజు, త్రినాథ్, నారాయణ, గణేష్, జగదీష్, వెంకటేష్, నరేష్, గోపి, శర్మ, చైతన్య, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

విశాలాంధ్ర - సాగర్‌నగర్: జిల్లా పరిషత్ పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యా యులు తిరుపతి రాజు పదవీ విరమణ చేసిన సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వార్డు అధ్యక్షులు చెట్టుపల్లి గోపి పాల్గొని తిరుపతిరాజుకు దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎంతోమంది పేద పిల్లల ఉన్నతికి ఉపాధ్యాయుడి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు శాఖరి శ్రీనివాస్ బాబు, చెట్టు సన్యాసిరావు, మాజీ ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ పరిపూర్ణ, వార్డు మహిళా అధ్యక్షురాలు శతపతి మంగాదేవి, శతపతి రవి, బెల్లన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విశాఖ ఉక్కు కర్మాగారంలో 33 ఏళ్లుగా విధులు నిర్వహించి బుధవారం ఉద్యోగ విరమణ చేసిన బి.దుర్గయ్య (జనరల్ ఫోర్మన్, ఇన్స్ట్రుమెంటేషన్ విభాగం)కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సి.హెచ్.దీవెన్ రాజ్ అధ్యక్షత వహించగా, ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం అధికారులు బి.నాగేంద్ర కుమార్, పి.నాగ ప్రసాద్, హెచ్ఆర్ఎం దొర, తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్, ప్రతినిధులు జె.శ్రావణ్ కుమార్, ఎన్.నర్సింగరావు, ఇనుస్ట్రుమెంటేషన్ విభాగం ఉద్యోగులు వెంకటేశ్వర్లు, లక్ష్మి నారాయణ, అమిత్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థిని వైద్యానికి ఫాబ్ ధనసహాయం

విశాలాంధ్ర - తగరపువలస: భీమిలి తోటవీధికి చెందిన డిగ్రీ విద్యార్థిని రాకోతు నిత్యశ్రీ హృదయ సంబంధమైన వ్యాధితో బాధ పడుతోందని తెలుసుకున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) వారు పదివేల రూపాయల ధనసహాయం అందించారు. గత కొంతకాలంగా ఈ వ్యాధితో ఇబ్బంది పడుతున్న నిత్యశ్రీకి విశాఖలో వైద్యం చేయించారు. అయితే ఇప్పుడు ఆమెకు హైదరాబాద్‌లో లేజర్ చికిత్స చేయాల్సివుందని దానికి సుమారు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆమె తల్లి తెలియజేశారు. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాబ్) సభ్యులు స్పందించి పదివేల రూపాయలు అందజేయడంతో ఆమె కృతజ్ఞతలు తెలియజేస్తూ, దాతలు తమను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

గెడ్డలో పూడికలు తీసివేత

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో బంటుపల్లి వారి గ్రామపంచాయతీ పరిధిలో కోనవారి కల్లాల నుండి కాలనీ వరకు గెడ్డ పూడిక తీత పనులు బుధవారం చేపట్టారు. విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురించిన కథనానికి స్పందించిన స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు, శ్రీనివాసరావు, అధికారులు పనులు చేపట్టారు. రామాలయం నుండి శుభశ్రీ ఫంక్షన్ హాల్ వరకు గెడ్డలో పూడికలు తీస్తామని, గెడ్డ వాగులు మూసినచోట కల్వర్టులు నిర్మిస్తామని వీఆర్ఓ స్వామి తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు, వీఆర్పీ తదితరులు పాల్గొన్నారు.

వేములవలస ఏపీజీవీబీలో సర్వర్ మొరాయింపు

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో వేములవలస జంక్షన్ ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో గత 5 రోజుల నుండి సేవలు నిలిచిపోవడం వలన వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు గంటల తరబడి వేచి ఉన్నా సమస్య పరిష్కారం కాక వెనుతిరిగిపోతున్నారు. పనులు మానుకొని బ్యాంకుకు వచ్చే ఖాతాదారులకు గత ఐదు రోజులుగా నిరాశ ఎదురవుతుంది. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా బ్యాంక్ సర్వర్ మార్చడం వలన సేవలకు అంతరాయం ఏర్పడిందని రెండు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

పీహెచ్‌సీ సిబ్బందికి పురస్కారాలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి రెండు అవార్డులు లభించాయి. గిడిజాల ఏఎన్ఎం పొట్నూరి గంగాభవాని, బోయపాలెం ఆశ కార్యకర్త పంపాన వరలక్ష్మికి ఈ అవార్డులు లభించాయి. జిల్లా కలెక్టర్ ఎంఎం హరేంధిర ప్రసాద్ చేతుల మీదుగా ఈ అవార్డులు అందుకున్నారు. బుధవారం విశాఖపట్నం బిర్లా జంక్షన్‌లో జరిగిన వైద్య అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వీరికి అవార్డులు అందచేశారు.

అవార్డులను అందుకున్న సిబ్బందిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు, ప్రోగ్రాం అధికారులు జీవనరాణి, ఉమావతి, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ ఎం.గంగు నాయుడు, షహనాజ్ సాధియా, సామాజిక ఆరోగ్య అధికారి వి.సాంబమూర్తి, జిల్లా కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం తదితరులు అభినందనలు తెలిపారు.

ఇన్చార్జి జీవీఎంసీ సీఈగా వినయ్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ ఇన్చార్జి చీఫ్ ఇంజనీర్‌గా ఎం.వినయ్ కుమార్ ను నియమిస్తూ జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్, ఈఎన్‌సీ ఆనందరావు ఆదేశాలు జారీ చేశారు. జీవీఎంసీ సీఈగా రవికృష్ణ రాజు బుధవారం పదవి విరమణ చేయడంతో తాత్కాలికంగా ఎస్ఈ ప్రాజెక్ట్స్‌లో పనిచేస్తున్న వినయ్ కుమార్‌కు సీఈగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం సీఈ పోస్ట్ కోసం నలుగురు పోటీ వడుతున్నప్పటికీ ఇన్చార్జి సీఈగా సీనియర్ ప్యానల్‌లో ఉన్న వినయ్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వం కొద్దిరోజుల్లోనే పూర్తిస్థాయి సిఈగా నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

విశాలాంధ్ర
విశాఖపట్నం
పేజి : 2
గురువారం 1, ఆగస్టు, 2024

హెల్త్ ఎరీనాను సందర్శించిన ఎంసీ

విశాలాంధ్ర - విశాఖ: వీఎంఆర్డీఏ హెల్త్ ఎరీనా, కైలాసగిరిలను మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్. విశ్వనాథన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎరీనాల్ పాడైన ఇన్ఫర్మేషన్ బోర్డులు, సిమెంట్ బెంచ్ లు, విద్యుద్దీపాలు మార్చాలని సూచించారు. సందర్శకులకు తగిన తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలను కల్పించడం, వృక్ష వ్యర్థాలను సాధ్యమైనంత త్వరగా తరలించడం, పచ్చదనం పెంపొందించడం వంటి అంశాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిరిపురంలోని బాలల ప్రాంగణం, వైశాఖి జల ఉద్యానవనం, సీతమ్మధార, ఎంవీపీ కాలనీలలో సంస్థకు చెందిన దుకాణ సముదాయాలను కూడా క్షేత్ర స్థాయిలో పర్యటించి దుకాణదారులను నుంచి బకాయిలను సకాలంలో వసూలు చేయాలని, ఖాళీగా ఉన్న వాణిజ్య సముదాయాల కేటాయింపునకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డి.కీర్తి, డీ ఎఫ్ ఓ శాంతి స్వరూప్, సీఈ భవానీ శంకర్, ఎస్ ఈ బలరామరాజు రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శార్వాణి,

కార్యనిర్వహక ఇంజినీర్లు రాజు, రామరాజు, ఉప కార్యనిర్వహక ఇంజినీర్ మురళీ కృష్ణ, సహాయక ఇంజినీర్ హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

కార్మిక శాఖ మంత్రికి వినతి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం పథకం, వీవోఏ, ఆర్పి, నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ సమన్వయ కమిటీ కన్వీనర్ పి.మణి మాట్లాడుతూ గత సంవత్సరంలో ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు 42 రోజులపాటు సమ్మె చేశారని, ఈ సందర్భంగా ప్రభుత్వం వీళ్ళకి గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీతాలు పెంపుదల వంటి సమస్యలపై హామీ ఇచ్చిందని, దానికి సంబంధించిన జీవోలను ఇంకా ఇవ్వలేదని చంద్రబాబు నాయుడు తన ఎన్నికల మేనిఫెస్టోలో మీరు జీతభత్యాలు పెంచుతానని పేర్కొన్నారని, కావున నూతన ప్రభుత్వం తక్షణమే వీరి సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్కీం వర్కర్స్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వీరికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం.వెంకటలక్ష్మి, అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు నూకరత్నం కృపాలు, ఆశ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.పద్మ, వి.మేరీ, కోశాధికారి సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎం.ఎస్.ఎఫ్-4ను సందర్శించిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ జోన్-4 పరిధిలో గల మున్సిపల్ సూయేజ్ ఫామ్‌లోని వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 4వ జోన్ పరిధిలోని ఎం.ఎస్.ఎఫ్‌ను టర్నర్స్ చౌల్ట్రీ, కే.జి.హెచ్ వద్ద నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్"లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోన్-4లో గల పలు వార్డుల నుండి నిత్యం క్లాప్ వాహనాల ద్వారా సేకరిస్తూ ఎంఎస్ఎఫ్-4 నకు నిత్యం తరలిస్తున్న వ్యర్థాల ప్రక్రియను పరిశీలించారు. అలా నిత్యం సేకరిస్తున్న వ్యర్థాలను నేలపై వేయడం వలన భూమికి హాని కలగడమే కాకుండా ఎక్కువగా దుర్వాసన వచ్చే అవకాశం వుందని, అందుకు ప్రత్యేకంగా నాణ్యమైన వరదాను ఏర్పాటు చేసి ఆయా వ్యర్థాలను వెంటనే క్లోజ్డ్ కాంపాక్టరు వాహనాలకు అందించే ప్రక్రియను జరపాలని అన్నారు. అనంతరం టర్నర్స్ చౌల్ట్రీ, కేజీహెచ్ వద్ద నిర్మిస్తున్న "అన్న క్యాంటీన్"లలో వాష్ రూమ్, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ మొదలైన సదుపాయాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేసి అన్ని పనులను త్వరిత గతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టేలని ఆదేశించారు. ఈ

పర్యటనలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ ప్రసాద్‌రావు, కార్య నిర్వహక ఇంజనీర్లు సంతోషి, దిలీప్, ఏ.ఎం.ఓ.హెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అమెజాన్ ఫ్రెష్, ప్రత్యేక రాఖీ స్టోర్

విశాలాంధ్ర - విశాఖపట్నం: రానున్న రక్షా బంధన్ పండుగ పురస్కరించుకొని అమెజాన్ డాట్ ఇన్ లో ప్రత్యేక రాఖీ స్టోర్ అందుబాటులోకి తీసుకువచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు అమెజాన్ ఫ్రెష్ వారి సూపర్ వాల్యూ డేస్, జూలై 1 నుండి 7వ తేదీ వరకు నడుస్తాయి. ఈ సందర్భంగా తోబుట్టువుల కోసం రుచికరమైన భోజనాలను తయారు చేసేందుకు లేదా మంచి గిఫ్ట్ హ్యాంపర్ను కొనేందుకు, వారు మీకు ఎంత కావలసినవారో తెలియచేసేందుకు, చక్కని అవకాశాన్ని ఇది అందిస్తుంది. తాజా పండ్లు కూరగాయలు మొదలుకుని స్నాక్స్, పానీయాలు, మరియు నిత్యావసరాల వరకు, విస్తృతశ్రేణి ఉత్పత్తుల పై 45 శాతం వరకు తగ్గింపు అవకాశం ఉందన్నారు. కస్టమర్లు తమకు కావలసిన డెలివరీ స్లాట్లను ఎంచుకోవచ్చు, దావత్, ఫార్చ్యూన్ మరియు టాటా సంపన్న వంటి ప్రఖ్యాత బ్రాండ్ల పై సొమ్ము ఆదా చేసుకుని, అత్యంత ఆహ్లాదకరమైన భోజనాన్ని వండుకోగలుగుతారు.

పండ్లు, కూరగాయలను కొనుగోలు చేసిన ప్రైమ్ కస్టమర్లు రూ.200 వరకు క్యాష్బ్యాక్ పొంది ఆనందించగలుగుతారు, కాగా కొత్త అమెజాన్ కస్టమర్లు తొలి నాలుగు అమెజాన్ ఫ్రెష్ ఆర్డర్ల పై రూ. 400 వరకు క్యాష్బ్యాక్ను పొందగలుగుతారని తెలిపారు. అమెజాన్ ఫ్రెష్ వారి ప్రత్యేకంగా రూపొందించిన రాఖీ స్టోర్ ను ఎక్స్ప్లోర్ చేయండి. ఈ స్టోర్లో మీకు, భారతీయ మిఠాయిలు మొదలుకుని అంతర్జాతీయ చాక్లెట్ల వరకు రుచికరమైన స్నాక్స్ను, జాగ్రత్తగా కూర్చిన హ్యాంపర్లను, ఇంకా మరెన్నో లభిస్తాయి. పైగా, ఇవన్నీ మీ గుమ్మం వద్దకు డెలివర్ చేయబడతాయి. అమెజాన్ ఫ్రెష్ పై ఇప్పుడే ఆర్డర్ చేయాలని కోరారు.

నోయిడా ఫ్యాక్టరీని సందర్శించిన సాంసంగ్ వైస్ ఛైర్మన్

విశాలాంధ్ర-విశాఖపట్నం: శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ వైస్ ఛైర్మన్, సీఈఓ హెడ్ - డివైస్ ఎక్స్‌పీరియన్స్ (డిఎక్స్) జోంగ్-హీ (జెహెచ్) హాన్ ప్రస్తుతం భారతదేశంలో ఈ సంవత్సరం తన పర్యటన రెండవపర్యటనలో ఉన్నట్లు శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కో. లిమిటెడ్ ప్రకటించింది. ఈ పర్యటన దక్షిణ కొరియా దిగ్గజ సంస్థ కోసం భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను సూచిస్తుంది. శాంసంగ్ స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు మరియు రిఫ్రిజిరేటర్‌లను తయారు చేస్తోన్న కంపెనీ నోయిడా ఫ్యాక్టరీని సోమవారం హాన్ సందర్శించారు. " ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారతదేశం ఒకటి మరియు శాంసంగ్ కు భారీ అవకాశాన్ని అందిస్తుంది" అని హాన్ అన్నారు. "భారతదేశంలో పెట్టుబడి పెట్టిన మొదటి కంపెనీలలో మేము కూడా ఉన్నాము . నోయిడా ఫ్యాక్టరీ మా అతిపెద్ద సదుపాయాలలో ఒకటిగా ఉద్భవించినందుకు నేను సంతోషిస్తున్నాను, ఇది భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచానికి ఉత్పత్తి చేస్తుంది" అని అన్నారు. శాంసంగ్ తమ "అందరికీ ఏఐ" విజన్‌ను ఆవిష్కరించింది - ఇది ఈ సంవత్సరం ప్రారంభంలో, బహిరంగ సహకారం ద్వారా కృత్రిమ మేధస్సు మరియు హైపర్-కనెక్టివిటీని తీసుకురావడం ద్వారా వినియోగదారుల జీవితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సంవత్సరం, శాంసంగ్ యొక్క గెలాక్సీ ఏఐ - ఆధారిత ప్రీమియం స్మార్ట్‌ఫోన్‌లు మరియు ప్రత్యేకమైన ఏఐ గృహోపకరణాలు - రిఫ్రిజిరేటర్‌లు, ఏసి లు మరియు వాషింగ్ మెషీన్‌లు - కలిసి ఒక ప్రత్యేకమైన కనెక్ట్ చేయబడిన పరికరాల పర్యావరణ వ్యవస్థను సృష్టించాయి, ఇవి వినియోగదారులకు సౌలభ్యం, కనెక్టివిటీ మరియు సౌకర్యాన్ని అందించడంతో పాటు శక్తిని ఆదా చేసేందుకు వీలు కల్పిస్తున్నాయి.

రియల్‌మీ 13 ప్రో సిరీస్ 5జి విడుదల

విశాలాంధ్ర/విశాఖపట్నం: భారత యువతకు రియల్‌మీ అనేది అత్యంత పేరుగాంచిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్. అది తన స్మార్ట్‌ఫోన్, ఏఐఓటి పోర్ట్‌ఫో లియోలో అత్యంత మెరుగైన ఉత్పత్తులను ప్రకటించింది. అవి: అత్యంత మెరుగైన రియల్‌మీ 13 ప్రో సిరీస్ 5జి, రియా, మీ స్వచ్ఛ ఎస్2, రియల్‌మీ బడ్స్ టి310 అనేవి ప్రవేశపెట్టబడినవి. రియల్‌మీ 13 ప్రో సిరీస్ 5 జి రెండు మోడల్స్‌లో రియల్‌మీ 13 ప్రో+5జి, రియల్‌మీ 13 ప్రో 5జిలో అందుబాటులో ఉంటుంది. దానిలో అల్ట్రా క్లియర్ కెమెరాతో పాటు ఏఐ ఉంటుంది. అది ఎక్కడా చూడని కెమెరా టెక్నాలజీతో పాటు ఆకర్షణీయ మైన డిజైన్స్‌ని అందిస్తుంది. అది అత్యుత్తమమైన క్లౌడ్ మొనెట్ టెక్నాలజీతో ప్రేరేపించబడినది. మధ్యస్థ హై ఎండ్ స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో అగ్రసంస్థగా మారాలనే గమ్యంతో ఉంది అని రియల్‌మీ ప్రకటించింది. ఈ గమ్యం మూడు ముఖ్య ప్రదేశాలలో అనగా అత్యధిక మెమొరీని కల్గి ఉండడాన్ని, నాణ్యత అప్గ్రేడ్‌ని, ఏఐంయుఐ పేరుగాంచిన ప్లాన్ వల్ల తెలుస్తుంది. రియల్‌మీ 13 ప్రో 5జి ముందస్తు అమ్మకం 30 జుల్కె సాయంత్రం 6 నుంచి రాత్రి 10 వరకు రియల్‌మీ డాట్ కామ్, ఫ్లిప్కార్ట్, ఇతర ముందస్తు నమోదుతో జులై 31 మధ్యాహ్నం 12 నుంచి రియల్‌మీ డాట్ కామ్, ఫ్లిప్కార్ట్‌లో, ఇతర ముఖ్య చానల్స్‌లో మొదలవుతుంది.

జిల్లాలోని హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

విశాలాంధ్ర - వి.మాడుగుల: జిల్లాలోని హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని జ్వరపీడుతులకు మెరుగైన వైద్యం అందించాలని, సిహెచ్‌సిని వెంటనే రీపెరింగ్ పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం మాడుగుల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. జ్వరపీడుతుల సంఖ్య ఎక్కువ ఉందని, ఇదిజిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందన్నారు చీడికాడ మండలం జాజులపాలెం గ్రామానికి చేంది కాకరలక్కి జ్వరంతో చని పోయిందని తెలిపారు. ఇదే గ్రామానికి చేందిన దాయిరి నూకరాజు వంతల గాటి బాబు తీవ్రమైన జ్వరంతో మాడుగుల అసువత్రిలో చేరారని తెలిపారు ఇదే గ్రామంలో మరి కోంతమంది జ్వరాలతో బాధపడుతున్నారని తెలిపారు. రోగులతో ప్రభుత్వ ఆసుపత్రుల కిటకిటలాడుతున్నాయని చెప్పారు.



మలేరియాకు ల్యాబ్ లో పరిక్షలు ఉన్న ఇంజెక్షన్ లేవన్నారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది తిరిగి మలేరియా రోగులను గుర్తించినా పై ఆదికారులకు లెక్కలు చూపించడం లెదన్నారు ఒకవేళ చూపిస్తే పనిసిమెంటు ఉంటుందని భయంతో ఉన్నారని తెలిపారు, మాడుగుల కమ్యూనిటి హెల్త్ సెంటర్ పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు, వర్షం వస్తే ల్యాబ్ టెక్నిషన్ రూమ్ స్లాబ్ పెచ్చులు రాలుతుందని పూర్తిగా తడిసి ముద్ద అవుతుందని తెలిపారు, గతంలో కొంత మేరకు రీపెరింగ్ చేసిన ప్రయోజనం లెదన్నారు ప్రక్కనే కొత్త బిల్డింగ్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడం రోగులకు ఇబ్బంది కరంగా ఉందన్నారు నూతన ప్రభుత్వం పై ప్రజలు ఎంతో అశలు పెట్టుకోని ఓట్లు వేసారని, ప్రజలు ఆశలు నెరవేర్చాలని కోరారు, పేదలకు అందించే వైద్యం పట్ల దృష్టి సారించాలని జిల్లాలో పారిశుద్ధ్య పనులు మెరుగు పర్చాలని జ్వరాలను అదుపులోకి తీసుకురావాలని సరిపడా మందులు అందించాలని రోగులకు సౌకర్యాలు మెరుగుపర్చాలని కోరారు. వీరి వెంట సిపిఎం సీనియర్ నాయకులు గండి నాయినబాబు, మండల నాయకులు కె.భవానీ తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా స్థాయి ఎన్నికలు

ఇరు పార్టీలకు ప్రతిష్టాత్మకమే
వైసీపీ కార్పొరేటర్లతో నేడు జగన్ తాడేపల్లిలో భేటీ
కూటమి కార్పొరేటర్లతో ఎమ్మెల్యేలు సమీక్షలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికలు రసవత్తరంగా మారాయి. అధికార కూటమికి, ప్రతిపక్ష వైసిపికి ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగానే తీసుకున్నట్లు తెలుస్తుంది. అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ విశాఖ కావడంతో తొలిత స్థాయి సంఘంలో టిడిపి అధిష్టానాలు పాగా వేస్తే తర్వాత మేయర్ పీఠం చేజిక్కించుకోవచ్చు అన్న ఆలోచనతో టిడిపి ఎమ్మెల్యేలు ఇప్పటికే అనేకసార్లు కార్పొరేటర్లతో సమీక్షలు నిర్వ హించారు. అయితే జనసేన బిజెపి కార్పొరేటర్లకు స్థాయి సంఘంలో అవకాశం కల్పించకపోవడంతో పెద్ద ఎత్తున కూటమిలో అసంతృప్తి వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది. క్రాస్ ఓటింగ్ జరుగుతుందన్న ఆందోళన కూడా కూటమి నేతల్లో నెలకొంది. మరోవక్క వైసీపీ కూడా తమ పట్టును నిలబెట్టుకోవడానికి పాట్లు పడుతుంది. జీవీఎంసీలోని స్టాండింగ్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో విశాఖ కార్పొరేటర్లతో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేడు తాడేపల్లి లో భేటీ కానున్నట్లు తెలిసింది. ఆగస్టు 7న జరగనున్న స్థాయీ సంఘం ఎన్నికల నేపథ్యంలో కార్పొరేటర్లకు దిశా నిర్దేశం చేసేందుకే జగన్ పిలిచారన్న ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు నగరంలోని స్వర్ణభారతి స్టేడియం నుంచి రెండు బస్సుల్లో సుమారు 40మంది కార్పొరేటర్లు తాడేపల్లిలోని జగన్ నివాసానికి బుధవారం సాయంత్రం బయల్దేరనున్నట్టు సమాచారం. గురువారం ఉదయం జగన్ వారందరితో సమావేశం కానున్నారు. వాస్తవానికి మూడేళ్లగా వైసీపీ కార్పొరేటర్లే స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికవుతూ వచ్చారు. కూటమి పార్టీలు ఎన్నికల్లో విజయ దుందుభి మోగించడంతో ఈ సారి ఫలితాలు తారుమారు కానున్నాయి. వైసీపీ తరఫున 58మంది కార్పొరేటర్లగా ఎన్నికయ్యారు. అయితే వచ్చే ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే ఏడుగురు కార్పొరేటర్లు టీడీపీలో చేరగా, మరో ఐదుగురు జనసేనలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా స్టాండింగ్ కమిటీ చేజారిపోకుండా జగన్ యోచిస్తున్నారు.

పంచాయతీ కార్యదర్శి నర్సింగరావుకు పదవి విరమణ సత్కారం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం వేములవలస గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పురము నరసింగరావుకు మండల అధికారులు ,ప్రజాప్రతినిధులు,గ్రామ కార్యదర్శి లు, వేములవలస గ్రామపంచాయతీ సిబ్బంది బుధవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నీలం అప్పలనాయుడు మాట్లాడుతూ పదవీ విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమేనని జీవితానికి కాదని ప్రతి ఒక్కరూ ఎన్నో ఒత్తిడిలకు గురవుతూ ఉద్యోగాలు నిర్వహించాల్సి వస్తుందని వాటిని ఎదుర్కొని ప్రజలు మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అప్పలనాయుడు, డెంకాడ ఎంపీడీవో ఆడప లవరాజు, ఈవోపీఆర్డి రామారావు, జడ్పిటిసి కోరాడ వెంకట్రావు, వైసిపి మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వెల్లంకి గ్రామ కార్యదర్శి శ్రీ రామ్మూర్తి (బాబి)'కరుణాకర్ రావు,మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, వేములవలస

సర్పంచ్ లంక కొండమ్మ, ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వరరావు, వేములవలస 10వ వార్డు నెంబర్ సారికి విజయ్ కుమార్, సచివాలయం సిబ్బంది ,వీఆర్వో స్వామి, మరుపిల్ల చిన్నయ్యపాత్రుడు, కోరాడ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఓ నారాయణపాత్రుడికి ఘన సత్కారం

విశాలాంధ్ర - మల్కాపురం: కోరమండల్ పరిశ్రమలో సిఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న నారాయణ పాత్రుడును పారిశ్రామిక ప్రాంత విలేకరులు ఘనంగా సత్కరించుకున్నారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రుడిని సత్కరించుకున్న విలేకరులు మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి దేశభక్తిని చాటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత విలేకరులు పాల్గొన్నారు.

ఎం.కృష్ణాపురం సర్పంచ్‌గా చారుమతి దేవి పదవి స్వీకరణ

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం ఎం.కృష్ణాపురం గ్రామంలో వద్దాది చారుమతి దేవి సర్పంచ్‌గా పదవి స్వీకరణ మహోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి హాజరై మాట్లాడుతూ కృష్ణాపురం గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సీసీ రోడ్లు, పంచాయతీ భవనం,

ఇళ్ల స్థలాలు, డ్రైనేజీలు కృషి చేస్తామన్నారు. నూతన సర్పంచ్ చారుమతి దేవి మాట్లాడుతూ గ్రామం ఎప్పటి నుంచో వెనుకబడి ఉందని, మా గ్రామానికి అన్ని వసతులు సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, మాడుగుల జనసేన పార్టీ నియోజకవర్గఇన్‌చార్జ్ రాయపురెడ్డి కృష్ణ, మాజీ ఎంపీపీ పుప్పాలఅప్పలరాజు, టిడిపి మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, వద్దాది రంజిత్ వర్మ, దంగేటి సూర్యారావు, జనసేన మండల అధ్యక్షులు శివాజీ, దాసరి అచ్యుతరావు, ఇల్లపు రమేష్, ఎంపీడీవో ఆర్.కాళీప్రసాద్ రావు, ఈఓపిఆర్‌డి మీనా కుమారి, గ్రామ ప్రజలు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

స్థాయి సంఘం నామినేషన్లు అన్నీ సక్రమమే

- జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక

సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామి నేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ తెలియజేశారు. బుధవారం స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన అభ్యర్థుల నామినేషన్లను అన్నిటినీ పరిశీలించగా అన్ని సక్రమముగా ఉన్నా యని, స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామి నేషన్లు అన్నీ అర్హత పొందాయని పేర్కొన్నారు. ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల ఉపసంహారణ గడువు పూర్తవుతుందని, ఆగస్టు 7 వ తేదీన ఎన్నికలు నిర్వహించడం, అదేరోజు ఫలితాలను వెల్లడించడం జరుగుతుందని కమిషనరు పేర్కొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలు పదవి విరమణ

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91 వ వార్డు లక్ష్మీ నగర్ ఇ బ్లాక్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు కందుల వరలక్ష్మి పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వరలక్ష్మి సేవలను కొనియాడారు. అనంతరం వరలక్ష్మి దంపతులను బెహరా పుష్పగుచ్చమిచ్చి సాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గేదెల మురళీకృష్ణ, బండి దుర్గేష్, ఐ. ఉమా మహేశ్వరరావు, తెలుకుల రమేష్, వైట్ రాజు, ఊటపల్లి గోవిందు, సత్య కళ, తోటి ఉపాధ్యాయులు ఎం. మోహన్ రావు, కే. సుధారాణి, ఎస్ వసంత కుమారి, జి. సత్యవాణి, వి. కనక మహాలక్ష్మి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్యా కేసులో ముద్దాయిలకు యావజ్జీవ శిక్ష

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: ఒక వ్యక్తిని హత్య చేసి ఇద్దరిని గాయపరచిన కేసులో ముద్దాయిలకు జీవితకాల జైలు శిక్ష విధిస్తూ విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ బుధవారం తీర్పును వెలువరించారు. పొట్నూరు గ్రామానికి చెందిన మంగళగిరి పెంటయ్య(మృతుడు) కుటుంబంతో గ్రామంలో నివాసం ఉంటున్నాడు అదే గ్రామానికి చెందిన సంబంగి వెంకట్, సంబంగి నాగరాజు, సంబంగి గౌరి లకు మృతుని తమ్ముడు బంగారయ్యల మధ్య తగాదా రావడంతో నిందితులు వారిపై దాడికి పాల్పడ్డారు. అడ్డుకోవడానికి వచ్చిన పెంటయ్య ను మరియు అతని పెద్ద తమ్ముడైన చిన్నారావు, కుటుంబ సభ్యులపై, వెంకట్ అతని కొడుకు నాగరాజు దాడిచేసి, కర్రతో చిన్నారావు తలపై కొట్టి తీవ్రంగా గాయపరిచారు ఆ దాడిలో చిన్నారావు అతడి కూతురు సలోని కి నుదుటికి గాయాలు అయ్యాయి రక్తపు మడుగులో ఉన్న పెంటయ్యను కుటుంబ సభ్యులను పద్మనాభం పోలీసులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పెంటయ్య మృతిచెందాడు.

ఈ మేరకు అన్ని సాక్ష్యాదారాలతో కోర్టులో పోలీసులు కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశి ప్రాసిక్యూషన్ తరుపున విచారణ చేసారు. నేరం రుజువు కావడంతో జిల్లా జడ్జి నిందుతులకు జీవిత కాల జైలు శిక్ష, మృతుని బంధువులకి పరిహారంగా ఒక్కొక్కరికి రూ. 1,50,000/- రూ 2,50,000/- చెల్లించాలని తీర్పు చెప్పారు. హత్య చేసిన నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన విపి కాండ్రేగుల జగదీశ్వరరావు,కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్,అప్పటి పద్మనాభం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.కిషోర్ కుమార్, ఇతర సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి అభినందించారు.